



# "ఎవరీ సుధ" *

ర చ న :
రచన: "చీశేరా"

'పోస్ట్' అనగానే గెంతుతూవచ్చి పోస్ట్ మ్యాన్‌వద్దనుండి కవరు తీసికొంది కుసుమ. పైన దస్తూరి చూడగానే సంతోషం పట్టలేక పక్కనేవున్న మురళి చెవికి కీయిచ్చి 'బావ ఉత్తరం రాశాడురా' అని వంటింటి వైపు పరుగెత్తింది. హోమ్‌వర్క్ చేసు కొంటున్న మురళి అక్కగారిచ్చిన తీవ్రప్రభావం వలన అరగజం ఎత్తున ఎగిరి యథాస్థానంలో పడ్డాడు. వెంటనే తల్లి వద్దకు తయారై 'ఏమిటి ఈమెగారి హడావుడి' మొగుడుగారు జాబు వ్రాశాడనేనా! అన్నాడు. దానితో కుసుమ సంరంభం సగమై తన రీడింగ్‌రూమ్‌లోనికి గెంతి సోఫాపై కూలబడింది. కవరువిప్పి లోని వుత్తరం వెలుపలికి తీసింది.

పాగతోట, నెల్లూరు
25–6–57

"ప్రియమైన సుధకు శంకరం వ్రాయునది" అంతటితో ఆపింది ఉత్తరం చదవడం కుసుమ. 'ఎవరీ సుధ' అనే ప్రశ్న కుసుమను కలవర పరచింది. బావ ఈమెను గురించి తనతో కనీసం ప్రస్తావించనైనా లేదే తనను పుట్టింటికిపంపి ఈమెతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాడన్నమాట. కుసుమ లేత హృదయం అంతకంటే విశాలంగా ఆలోచించ లేకపోయింది. తాపీగా బెడ్‌పై పడుకొని తన భర్త స్నేహితులను, స్నేహితురాండ్రను (తనకు పరిచయం చేసిన వారిని) గురించి ఆలోచించను మొదలెట్టింది.

అనూరాధ నల్లగావున్నా ముఖం కళగా వుంటుంది. బావకు బి. ఏ. క్లాస్‌మెట్ అట చాల బాగా పాడుతుంది. కుట్టు టైప్ చెయ్యడం మొదలైనవి ఎన్నో వచ్చు. తన పుట్టిన రోజునాడు బావ ఆహ్వానిస్తే వచ్చింది. ఎంత వినయము, ఎంత మర్యాద, మీరు చదువుకున్న వాళ్లు కుర్చీపై కూర్చోండి అని తను బలవంతంచేస్తే "పర్వాలేదులెండి. మాదేం చదువు వానాకాలం చదువు" అని చాపపై కూర్చొని ఒక పాట కూడా పాడి వెళ్ళింది. ఏమైనా నిండుకుండ తొనకదు అనుకుంది కుసుమ.

జలజ కళ్లద్దాలు ధరించి తెల్లగా, బొద్దుగా వుంటుంది. అనూరాధ అంత అణకువ లేక పోయినా గర్విష్ఠికాదు. ప్రస్తుతం మెడిసిన్ చదువుతోందట. ఒక పర్యాయము తను, బావ సెకండ్ షో కెళ్తే ఈవిడ కనుపించింది. "ఏమండోయ్ శంకరంగారూ! కులాసానా! ప్రస్తుతం ఏమిటి చేస్తూంటం" అని ప్రశ్నించింది, ఆవిడ బావతో అంత చనువుగా మాట్లాడుతుంటే నాకదోలా అనిపించింది. ఈమె మీ మిసెస్సా అంది నన్నుద్దేశించి. ఔనండి అని "కుసుమా! ఈవిడ జలజ. మా క్లాస్ మెట్" ప్రస్తుతం మెడిసిన్ చేస్తుంది అన్నాడు బావ. నమస్తే అన్నాను, ప్రతి నమస్కారము చేసి మీరోసారి మా యింటికి రండి అని అడ్రసిచ్చింది. వెళ్ళలేదనుకోండి.

మధు బావ ఆఫీసులోనట పనిచేస్తుంటం. తెల్లగా పొడుగ్గా వుంటాడు. రింగురింగులుగా వెంట్రుకలు ముఖంమీద పట్టుంటే ఆకర్షణీయంగావుంటాడు. ఎప్పుడూ లాల్చీ, పైజమా వేస్తాడు. ఒక పర్యాయం బావ టీ పార్టీకి ఆహ్వానిస్తే వచ్చాడు, "ఏమమ్మా చెల్లీ సినిమా కెల్దామా" అని నన్ను ప్రశ్నిస్తే సిగ్గుతో తల వాల్చుకొన్నాను. పిక్చర్ వదలగానే వెళ్తూ "మీ వదినతో కూడ మరలా వస్తానమ్మాయ్ మీ యింటికి అని" వెళ్ళాడు.

"మరి ఎవరీ సుధ" మగనా, ఆడా! ఛీ మగవారెవ్వరు యిటువంటి పేరెట్టుకోరు. మరి "అమ్మాయేమో" అయితే మాత్రం అన్ని విషయాలు తనతో అంత చనువుగా మాట్లాడే బావ ఈమె విషయం ఎందువల్ల చెప్పలేదో అని వితర్కించుకొంటూ కుసుమ ఉత్తరం చదువ నారంభించింది.

"నీ వద్దనుండి ఉత్తరమేమీ రాలేదు. బాగా చదువుతున్నావని తలుస్తాను. చదవడంలోలీనమై నాకు ఉత్తరంవ్రాయడం మరచావనుకొంటా. శ్రీమతి వారం రోజుల క్రితమే దసరాలకు పుట్టింటి కెళ్లింది. నీవు హాలిడేస్‌లో వస్తావని తలుస్తాను. హాపీగా గడపొచ్చు. ఇంకే విశేషాల్లేవు. నీ కాలం వ్యర్థపుచ్చాననుకొంటా.

నీ ఆగమనానికై నిరీక్షించు
"శంకర్"

అందుకే కాబోలు తను పుట్టింటి కెల్తానన గానే అడ్డేం చెప్పలేదు. ఎంత నాటకం. ప్రేమించి పెళ్ళిచేసుకొన్న బావే యిలా చేస్తున్నాడనుకొనేసరికి దుఃఖం ముంచుకొచ్చింది కుసుమకు. ఏమైనా బావ నాటకం కట్టెయ్యాలని ఆమెతో కులికేటప్పుడే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొంటే బాగుంటుందని తీర్మానించుకొంది. ఆ వుత్తరంలోని విషయాలేవీ అమ్మకు గాని, నాన్నకు గాని, తెలియనివ్వలేదు. మరు రోజే ప్రయాణ సన్నాహమవుతున్న కుసుమను నాన్నగారు "ఏమమ్మా బావ ఏం రాశేడేంటి అప్పుడే ప్రయాణమయ్యావ్ పండగలైన కాకుండా" అన్నారు. 'త్వరగా తమ్మన్నారు నాన్నా. ఈజాబునే టెలిగ్రామ్‌గా భావించమన్నారు'అంది. 'అలాగైతే వెళ్లమ్మా' అని బండికట్టి స్టేషనువరకువచ్చి దిగబెట్టి వెళ్ళాడు.

సాయంకాలము 4 గంటలకు స్టేషనులో దిగి రిక్షాలో యిల్లుచేరింది కుసుమ. ఆఫీసు నుండి త్వరగా వచ్చిన శంకరం కుసుమ రాకకు ఆశ్చర్యపోయి 'ఏం కుసుమా! పండుగలు వెళ్లకముందే పరుగెట్టుకొచ్చావ్ విరహన భరించలేకనా' అని కొంటెగా ప్రశ్నించాడు. అనలే కోపంతో మండిపోతున్న కుసుమ జాబు శంకరంపై గిరవాటువేసింది. జాబుచూచిన శంకరం నొచ్చుకుంటూ 'సారీ కుసుమా! సుధాకర్‌కు వ్రాసిన ఉత్తరం నీకు పోస్టుచేశాను. సుధ అనగానే గాబరాపడి వుంటావ్' అన్నాడు కుసుమరాకకు కారణం గ్రహించిన శంకరం ఈజాబుకు కుసుమకు కాసంతయినా తృప్తి నివ్వలా. 'పోస్టు' అనే కేకతో యిద్దరూ ద్వారం వైపు పరుగెత్తారు. కవరు చించిన శేఖరం ఉత్తరాన్ని బిగ్గరగా చదివాడు.



అనంతపూర్, 29—7—57

డియర్ శంకర్:

పొరపాటున మీ శ్రీమతికి వ్రాసిన ఉత్తరాన్ని నాకు పోస్టుచేశావు. నేను దసరాలకు నెల్లూరికి వస్తున్నాను. విశేషాలన్నీ అక్కడ వినిపిస్తాను.

మిత్రుడు
సు ధా క ర్

ఉత్తరాల తారుమారు భలేవుంది అన్నాడు శంకరం. పక్కింటి రేడియోనుండి 'ఇంతే మగవాళ్లు. వాళ్లవి అంతా మోసాలు' అని సుశీలకంఠం శ్రావ్యంగా విన్పించింది. విన్నారా అంది శంకరంబుగ్గను తన వ్రేలితో పొడుస్తూ కుసుమ. ఈలోగా ఘంటసాల 'ఇంతే ఆడాళ్లు వాళ్లవి అంతా కోపాలు' అని అందుకున్నాడు. చూశావా అన్నాడు కుసుమను కౌగిట్లో బంధించిన శంకరం.

★

కామధేను

ఇది విలువైన మలయాళ మూలికలతో ప్రాచీనాయుర్వేదపద్ధతిని శాస్త్రీయంగా తయారైన గొప్పమందు. వ్యాధిగ్రస్తులే కాక ఎట్టి వ్యాధిలేనివారుకూడా దీనినిసేవిస్తే దేహాన్ని బలపరచి రసాయనంగా పనిచేయును.

దీనిని స్త్రీ పురుషులు నిరభ్యంతరముగా వాడవచ్చును. మందు మంచి రుచిగావుండును. పథ్యములేదు.

వీర్యనష్టం, ఋతుదోషం, నరముల నిస్సత్తువ, సెగరోగం, మూత్రదోషం మొదలయిన వ్యాధులకు ఈ మందు పెట్టింది పేరు. మూత్రముతోపోవు శుక్లమును, మేహదుర్నీరును, మేహవ్యాధిని, మేహదురదను, మూగతీటను, జననేంద్రియ సంబంధమైన రుగ్మతలను, జననేంద్రియం సన్నబడుట, చిక్కిపోవుట, లేపనశక్తి తగ్గివుండుట, మధుమేహం, నిద్రలేమి, ధాతు దృఢీకరణం లేకుండుట, నరముల నిస్సత్తువ మున్నగు వ్యాధులను ఇది తప్పక కుదుర్చును. మేహకాక, మూలకాక, గుండెదడ, వెన్నునొప్పి, దగ్గు, కాసము మున్నగు బాధలను నివారణచేయును.

ఆకలిలేమి, మలబద్ధకం, నీరుకుట్టు, నడుమునొప్పి, కాళ్లుచేతులు తీట, తెలుపువ్యాధి, తలత్రిప్పుట, జ్ఞాపకశక్తి తగ్గుట మొదలైన బాధలను నివారించి బలాన్ని, ఆరోగ్యాన్ని, దేహకాంతిని యిచ్చి యెంతో మేలుచేయును. శీఘ్రంగా ముసలితనం రాకుండా చేస్తుంది.

డబ్బి 1-8 రు. 3=0

ధనలక్ష్మి అండ్ కో., ★ సౌకార్‌పేట, మద్రాసు-1.